టెండర్ నెం.2 దరఖాస్తు వెల రూ॥.500/-లు

ఓం సాయి శ్రీ సాయి జయజయసాయి


శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్
(రిజిష్టర్ నెం. 646/92)
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500 060
ఫోన్ నెం: 040-24066566; ఫ్యాక్స్ నెం. 040 – 24166566
www.saisansthan.in


# పూజ స్టోర్స్ వస్తువుల అమ్మకపు నిర్వహణ కొరకు, వేలములో పాల్గొనుటకు ఆసక్తివ్యక్తీకరణ దరఖాస్తు.

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, వారికి **పూజస్టోర్స్** నందు **వస్తువుల అమ్మకము** నిర్వహించుటకు వీలుగా వ్యాపార సంస్థలు మరియు వ్యక్తుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల ఏజన్సీలు సంస్థాన్ P.R.O కార్యాలయములో రూ.500/-లు చెల్లించి దరఖాస్తు, మరియు నియమ నిబంధనల వివరములు పొందవచ్చు మరియు వేలములో ఆసక్తి వ్యక్తికరణధరఖాస్తులను ***సంస్థాన్ వెబ్ సైట్*** www.saisansthan.in నుండి కూడా పొందవచ్చును. అట్టి ధరఖాస్తుకి రూ॥ 500/-లు అదనంగా చెల్లించవలెను. పూర్తి చేసిన దరఖాస్తులను సీల్ట్ కవరులో తేది: 15.03.2018 సా॥.4:00 గంటల లోపు సంస్థాన్ P.R.O కార్యాలయము నందు టెండర్ బాక్స్‌లో వేయవలెను. అదే రోజు తేది. 15.03.2018 గురువారము నాడు సా॥. 5:30 ని॥లకు సంస్థాన్ ధ్యాన మందిరములో వేలం పాటు నిర్వహించబడను. ఈ వేలము ఈ క్రింది నియమ నిబంధనలు లోబడి ఉంటుంది.

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో,దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ ధరఖాస్తులు దాఖలు చేయవలెను.
2. పూజస్టోర్స్‌నిర్వాహణకు నెలవారి అద్దె ప్రకారము ఈ వేలము జరుగుతుంది. అనగా సంస్థాన్ ట్రస్ట్ నిర్వహించే సేవాకార్యక్రమాల నిమిత్తము ప్రతినెలా ఈ అద్దె వసూలు చేయబడుతుంది. పూజా స్టోర్స్ యొక్క అద్దెను ప్రతి నెల 5వ తారీఖులోగా అనగా జరిగె మాసము కొరకు సంస్థాన్‌కు అందజేయవలయును గడవు తేదీ లొపల అద్దె చెల్లించబడనిచో ప్రతి నెల 6వ తేది నుండి రోజుకు రూ॥ 500/- ల చొప్పున అపరాధ రుసుము వసూలు చేయబడును. నెలలో

15వ తారీఖు లోపు అద్దె చెల్లించని యెడల ఈ కాంట్రాక్టును రద్దు పరుచుటకు సంస్థాన్ ట్రస్ట్‌కు అధికారము కల్గి ఉన్నది.

3. పూజస్టోర్స్ నందు వస్తువుల అమ్మకము నిర్వహించుటకు చేయవలసిన కాలము తేది. 01.04.2018 నుండి తేది. 31.03.2019 వరకు ఒక సంవత్సరము (12నెలలు)

4. వేలము రూ॥.**1,37,500/-** ల నుండి ప్రారంభించబడును.

5. వేలములో అత్యధికంగా వేలంపాట పాడిన వారికి ఈ స్టోర్సు నిర్వహణ బాధ్యత అప్పగించ బడుతుంది .

6. పూజాస్టోర్స్ అనగా ప్రస్తుతము ఉన్న రెండు మడిగలు, పూలు, కొబ్బరికాయలు అమ్ముతున్న రెండు కౌంటర్‌లు మరియు కొబ్బరి కాయలు కొట్టు ప్రదేశమునకు వెనుక ఉన్న చిన్న షట్టర్ ఉన్న దుకాణము ఉపయోగించుటకు ఇవ్వంజరుగుతుంది.

7. వేలము దారుడు ఎటువంటి పరిస్థితులలోను సబ్-లీజ్‌కు లేదా వేరొక వ్యక్తులకు ప్రవేశము కల్పించరాదు.

8. దుకాణము మరియు షట్టర్ యొక్క కరంట్ బిల్‌ను ప్రతి నెలకు కాంట్రాక్టువారు క్రమంతప్పకుండా చెల్లించవలెను.సంస్థాన్ ట్రస్ట్ యొక్క జనరేటర్‌ను పూజాస్టోర్స్ అవసరాల వియోగార్థం కొసం వాడినచో దాని రెంట్, ప్రతి నెలకు రూ॥.**1000/-**లను చెల్లించవలెను.

9. పూజాస్టోర్స్ వ్యాపార లావాదేవిలకు ట్రస్ట్ బోర్డు ఎటువంటి బాధ్యత వహించదు.

10. పూజాస్టోర్సును సంస్థాన్ తెరుచు ఉంచువేళల్లలో అనగా సాధారణ రోజులలో ఉ॥. 6:00గం॥ ల నుండి రాత్రి 9:30 ని॥ల వరకు, గురువారము మరియు ఇతర పర్వదినాలలో ఉ॥.5:00గం॥ల నుండి రాత్రి 10:30 ని॥ల వరకు కచ్చితముగా తెరచి ఉంచవలెను.

11. వేలము దారుడు వేలము పాట పూర్తి అయిన 48 గంటలలోపు తన అంగీకార పత్రము మరియు మూడునెలల(3) అద్దె (పాడిన అద్దెx 3 నెలలు ) Security deposit గా సంస్థాన్ కు చెల్లించవలసి ఉంటుంది. ఈ ముడు నెలల(3) అద్దె వేలము గడువు పూర్తి అయిన తరువాత ఈ Security deposit తిరిగి ఇవ్వడం జరుగుతుంది. దానిపై ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.

12. వేలందారుడు పూజాస్టోర్సు తరుపున చెల్లించవలసిన GST ని క్రమం తప్పకుండా గుడువు లోపల చెల్లించి, పూజస్టోర్సు ఖాళీ చేసే సమయములో No Dues certificate సమర్పించవలెను.

13. ప్రస్తుతం పూజా స్టోర్సులో ఉన్న సరుకుల పై పూర్తి హక్కు గతంలో స్టోర్స్ నిర్వహించిన వారిదే. వీటి లావాదేవీలతో సంస్థాన్ ట్రస్ట్‌కు ఎటువంటి సంబంధము ఉండదు.

14. వేలం పాటదారుడు ప్రభుత్వ పన్నులను మరియు డ్యూటీలను ఏమైనా ఉంటే విధిగా చెల్లించవలెను. పూజాస్టోర్సు యొక్క ఫర్నిచర్‌ను విధిగా శుభ్రంగా కాపాడవలెను. ఎటువంటి డ్యామేజీలను ఆంగీకరింపబడవు.

15. పూజస్టోర్స్ వస్తువుల అమ్మకపు నిర్వహణ సక్రమంగా నిర్వర్తించని యెడల కాంట్రాక్టును ఎటువంటి నోటీసు లేకుండా రద్దుచేసే అధికారం, సంస్థాన్ ట్రస్ట్ ఉంటుంది. అటువంటి సందర్భములో వారి Security deposit ను స్వాదీన పరుచుకొనుటకు మరియు కనిష్టంగా 3 సంవత్సరాలు ఎటువంటి టెండర్ వేయకుండా నిరోధించుటకు సంస్థాన్ ట్రస్ట్ అధికారము కలిగి ఉంటుంది.

16. ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు మాత్రమే ఈ టెండర్ దాఖలు చేయుటకు అర్హులు. టెండర్ దరఖాస్తుతోపాటు, సంస్థ అయితే GST రిజిస్ట్రేషన్ మరియు Firm ఫర్మ్ రిజిస్ట్రేషన్ జతపరచవలెను మరియు వ్యక్తుల అయతే ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫార్మ్ జతపరచవలెను.

17. సరఫరా మరియు నాణ్యత విషయములలో ఎటువంటి రకమైన నిబంధననైనా విధించే హక్కు సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.

18. సంస్థాన్ ట్రస్ట్‌తో చేయబడు లావాదేవీలు లిఖిత పూర్వకంగా చేయవలెను. మౌఖిక ప్రతిపాదనలు చెల్లుబాటు కావు.

19. వేలమును ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా ఆమోదించుటకు వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.

20. వేలములో పాల్గొనదలచిన సంస్థలు నిర్ణీత నమూనాతోపాటు E.M.D రూ.**50,000/-** (అక్షరాల రూపాయలు యాబది వేలు మాత్రమే) ల డిమాండ్ డ్రాఫ్ట్ ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, పూజా స్టోర్స్ దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్*** వారి పేరున పొంది జతపరచవలెను.

21. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తుల రుసుము కొరకు రు.**500/-** (రూపాయలు ఐదు వందలు మాత్రమే) ల D.D ని (తిరిగి చెల్లింపబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ ద్వారా **శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ , పూజా స్టోర్స్ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్** వారి పేరున పొంది దరఖాస్తుతో జతపరచవలసి ఉంటుంది.

22. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులోను ఆమోదింపబడవు.

23. వేలముఆమోదము పొందిన సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన వేలము దారుల EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS

లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది. ఆమోదము పొందిన వేలముదారు యొక్క EMD ని security deposit ఇచ్చిన తరువత తిరిగి ఇవ్వబడును. దీనిపై ఎటువంటి వడ్డీ చెల్లింపబడదు.

24. పూజస్టోర్స్ సంబంధించిన అన్ని వస్తువులు వేలముదారుడు విధిగా విక్రయించాలి.

25. వస్తువుల యొక్క అమ్మకం ధర భక్తులకు అనుకూలంగా అనగా సరసమైన ధరలు మత్రమే పేర్కొనాలి. అ ధరల ప్రకారము అమ్మకములు జరుపవలయును. ఏ వస్తువును MRP కంటే అధిక ధరలకు అమ్మరాదు.

26. వేలముదారుడు తను నియమించుకొన్న సిబ్బంది జీతభత్యాలు, ఇ.యస్.ఐ, పి.ఎఫ్., మెడికల్ మరియు ఇతర చట్టబద్దమైన చెల్లింపులకు వేలముదారుడు బాధ్యత వహించవలెను

27. శ్రీ సాయి బాబా యందు శ్రద్దతో, పూర్తి నమ్మకంతో కూడిన వ్యక్తులు, సంస్థలు సంస్థాన్ ట్రస్ట్ యొక్కనియమనిబంధనలకు లోబడి ఆసక్తి గల వారు ఈ వేలములో పాల్గోనవలెను.

28. వేలముదారుని ద్వారా నియమింపబడిన సిబ్బందికి సంస్థాన్ ట్రస్ట్‌లో ఎటువంటి సౌకర్యములు ఉండవు.

29. పూజాస్టోర్సుకు సంబంధించి అన్ని పన్నులను వేలందారుడు చెల్లించవలెను.

30. ప్రకృతి పరమైన, అనివార్యకారణాలకు, ఎటువంటి సాంకేతిక పరమైన కారణాలకు సంస్థాన్ ట్రస్ట్‌కు ఎటువంటి బాధ్యత ఉండదు.

31. పూజస్టోర్స్‌కు సంబంధించిన అన్ని న్యాయపరమైన హక్కులు శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ వారికి మాత్రమే వర్తిస్తాయి.

32. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు, లేదా రక్తసంబంధికులు ఈ వేలములో పాల్గొనుటకు అనర్హులు.

33. సంస్థాన్ ట్రస్ట్‌కు నియమనిబంధనలు మార్పుచేయుటకు లేదా చేర్చుటకు, తొలగించుటకు అధికారమువుంది.

34. సంస్థాన్ ట్రస్ట్‌కు పూజస్టోర్స్ మీద సర్వహక్కులు, అధికారములుకలవు సంస్థాన్ నియమనిబంధనలకు వేలముదారుడు కట్టుబడి ఉంటానని వ్రాతపుర్వాక హామి పత్రం ఇవ్వాలి. దానిని ఒక గేజిటెడ్ అధికారి ద్వారా కార్యవర్గమునకు సమర్పించవలెను.

35. ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. అటువంటి ధరఖాస్తును తిరస్కరించబడును. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.

కార్యవర్గము

ఓం సాయి   శ్రీ సాయి   జయజయ సాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

**(రి.నెం.646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైద్రాబాద్-500 060**

**ఫోన్: 24066566**

www.saisansthan.in

## పూజ స్టోర్స్ వస్తువుల అమ్మకపు నిర్వహణ కొరకు టెండర్ దరఖాస్తు.

ఏజెన్సి యొక్క యజమాని/ పాస్‌పోర్టు సైజు ఫోటో

1. సంస్థ పేరు :

2. చిరునామా :

3. GST రిజిస్ట్రేషన్ నెం :
   (కాపీ జతపరచవలెను)
4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం:
   (కాపీ జతపరచవలెను)
5. ధరావత్తు మొత్తం
   రూ.________________
   డి.డి. నెం.___________
   తేది: ________________
   బ్యాంక్ : ________________
   శాఖ : ________________
   చెల్లుబాటు అగు తేది:
6. టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ____________________________
   అకౌంట్ దారుని పేరు ______________________________________________

**బ్యాంక్ పేరు ___________________________**
**బ్యాంక్ బ్రాంచ్ పేరు ______________________**
**IFSC Code. __________________________**

**(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)**

**నేను/మేము పైన్న పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ, పూజస్టోర్స్ వస్తువుల అమ్మకపు నిర్వహణ విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి అన్ని నియమ నిబంధనలకు లోబడి పూజస్టోర్స్ వస్తువుల అమ్మకపు నిర్వహణ చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.**

తేది: సంతకము

స్టాంపు వేయవలెను

పేరు:
హోదా:

చిరునామ:

ఫోన్ నెం :

ధృవీకరణ (ఎవరైనా గెజిటెడ్ అధికారితో)